# తరలిన బీఆర్ఎస్ నాయకులు



సభకు దండుగా బైక్‌ర్యాలీగా తరలి వెళ్లుతున్న ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

బాలానగర్, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన రజతోత్సవ సభకు దండుగా తరలివెళ్లి విజయవంతం చేద్దామని ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శనివారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని జై కేసీఆర్, జై జై కేటీఆర్.. జై తెలంగాణ అంటూ పెద్ద ఎత్తున చేసిన నినాదాలు స్థానికంగా మిన్నంటాయి. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు దండుగా తరలిరావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు హాజరుకావాలని కోరారు. పార్టీ శ్రేణులకు మరింత ఉత్సాహం నింపేందుకు ర్యాలీలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ స్ నాయకులు కర్రె జంగయ్య, సయ్యద్ అజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, మట్టి శ్రీను, పిట్ల రాజు ముదిరాజ్, ఉదయ్ యాదవ్, మల్లేశ్ యాదవ్, పాల్గొన్నారు.

**బాలానగర్‌లో..**

బాలనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడం కోసం భారీ ర్యాలీ చేపట్టారు. శనివారం డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి బాలానగర్ ప్రధాన రహదారిలో కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసిందని గుర్తు చేశారు. రజతోత్సవ సభను జయప్రదం చేయడానికి పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంజా రామచందర్ ముదిరాజ్, మల్లారెడ్డి, ఎండీ ఖాజా, ఎడ్ల సదానంద్, ఎడ్ల ప్రభాకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సభకు దండుగా బైక్‌ర్యాలీగా తరలి వెళ్లుతున్న బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 26: వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహించే బీఆర్ఎస్ మహాసభకు ప్రజలు భారీగా తరలి వెళ్లాలని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. శనివారం బీఆర్ఎస్ జెండా.. మహాసభ ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది అని కొనియాడారు. నేడు కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు ఉద్యమకారులు ప్రజలు మహిళలు యువకులు భారీగా తరలి రావాలని కోరారు.



జీడిమెట్ల : చింతల్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ అన్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో రూ 5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ ఎత్తు పెంచే పనులను నాయకులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ అశోక్, న్యాక్ ఏఈ నాగరాజు, కాలనీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు నర్సింగ్ రావు, గోపాల్, శంకర్, స్వప్న,రమణయ్య, పండరి బాబు, అశోక్ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు 5000 మంది



మియాపూర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మందితో వరంగల్ లో ఆదివారం జరగనున్న రజతోత్సవ సభకు తరలి వెళ్లనున్నట్లు వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తెలిపారు. వందలాదిగా బస్సులు, వాహనాలలో సభకు వెళ్లి దిగ్విజయం చేస్తామన్నారు. శుక్రవారం సాయంత్రం వారు మాట్లాడుతూ.. మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు, పార్టీ అభిమానులు, ఉద్యమకారులతో సమన్వయం చేసుకొని భారీ సంఖ్యలో సభకు తరలి నియోజకవర్గ బలాన్ని చాటుతామని వారు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిన సందర్భంగా స్వరాష్ట్ర ఆకాంక్ష, ఉద్యమ ప్రస్థానం ఎన్నో విజయాలను సభలో గుర్తు చేసుకుని ఉద్యమ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తామన్నారు. తెలంగాణకు కేసీఆర్ అవసరమని, అభివృద్ధికి బాటలు పడాలంటే ఆయన పాలని ఏకైక మార్గమని వారు పేర్కొన్నారు.

### ఉద్యమనేత కేసీఆర్ అవసరం ఉంది



మాదాపూర్ : కేసీఆర్ అద్భుతమైన పాలన అందించి ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేసుకున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు బేజారెత్తిపోతున్నారు. తెలంగాణను మళ్లీ కేసీఆరే వచ్చి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రానికి కేసీఆర్ అవసరం ఎంతో ఉన్నది. నేడు జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏకతటిపై ముందుకు వచ్చి విజయవంతం చేద్దాం

**- రాయల కార్తీక్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు**

### రాష్ట్రాన్ని కాపాడుకోవాలి



మాదాపూర్, ఏప్రిల్ 26: కెసిఆర్ పాలనలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆటికి ఓటు వేసిన వారే అన్న నన్ను చూసి తిట్టుకునే దుస్థితి నెలకొంది. నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న బారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున్న తరలి రావాలి. ప్రజలందరూ కాంగ్రెస్ పాలనను చూసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఓటు వేసి గెలిపించి తప్పు చేశాము అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మన రాష్ట్రాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం వచ్చింది. కావున ప్రజలు ఉద్యమ స్ఫూర్తి తో ముందుకు సాగి సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి.

**- శ్రీనివాస్ గౌడ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ గౌరవాధ్యక్షుడు**

## ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన జెఫ్రీజాయ్



సిటీబ్యూరో, ఏప్రిల్ 26(నమస్తే తెలంగాణ): పేదరికం తన చదువుకు అడ్డుకాలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా అనుకున్న లక్ష్యం నెరవేరే వరకు ఆ విద్యార్థి వెనుదిరగలేదు. తనకు చదువుకోవడానికి పెద్దగా మెటీరియల్ లేకున్నా, మిగతా పిల్లలతో పోల్చితే తనకున్న వనరులేవీ తన చదువుకు సహకరించకపోయనా ఎస్ఆర్ శ్రీగాయత్రి ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో ఇంటర్ మొదటి సంవత్సర ఎంపీసీ చదువుతున్న బురుగు జెఫ్రీజాయ్ ఇటీవల విడుదలైన ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 465 మార్కులు తెచ్చుకుని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. అతని తల్లిదండ్రులు బురుగు శ్రీనివాసరావు, హేమావతిలు తమ కుమారుడి చదువు కోసం అహర్నిశలు కష్టపడుతూ తమ పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా చదివిస్తున్నారు. జెఫ్రీజాయ్ కూడా తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుని తనకు ఉన్న వనరుల్లోనే చదువుతూ ఫస్ట్ ఇయర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో వందశాతం మార్కులు తెచ్చుకున్నాడు. ఈ సందర్భంగా జెఫ్రీజాయ్ తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం అతని కృషిని అభినందిస్తూ సెకండ్ ఇయర్‌లో కూడా అద్భుతంగా రాణించాలని ఆకాంక్షించారు.








### ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

కొండాపూర్ : శిల్పారామంలో శనివారం కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కందుల కూచిపూడి నాట్యాలయం గురువు రవి కూచిపూడి 'నృత్య సమ్మేళనం ' నృత్య విభావరి ఏర్పాటు చేశారు. మోహన్‌రెడ్డి కథక్, సుగమ్య భరతనాట్యం, ఎస్కే బాద్షా మణిపురి, సాయికుమార్, సాయిసంతోష్ పేరిణి శివతాండవం, రామకౌండిన్య కూచిపూడి, సత్యప్రకాశ్ ఒడిసీ ప్రదర్శనలు అలరించాయి.

మాదాపూర్ : అన్నమాచార్య భావన వాహినిలో అధ్యక్షురాలు, పద్మశ్రీ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం సంకీర్తనల గానాలాపన, నృత్య ప్రదర్శనలు అలరించాయి. అనూష ఆర్ట్స్ అకాడమీ గురువు అనూష సూర్యాస్ శిష్యులు ప్రదర్శనతో మెప్పించారు కళాకారులకు శోభరాజు, మేనేజింగ్ ట్రస్టీ నందకుమార్ జ్ఞాపికలు అందించారు.

## తెలుగు వర్సిటీ పీహెచ్‌డీ అడ్మిషన్లపై విచారణ జరపాలి

దుండిగల్, ఏప్రిల్ 26: అవినీతి అక్రమాలకు పాల్పడుతూ డబ్బులకు పీహెచ్‌డీ అడ్మిషన్లు అమ్ముకుంటున్న తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ హనుమంతరావు ,అడ్మిషన్స్ డైరెక్టర్.బి.రాధ పై చర్యలు తీసుకోవాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రయాకన్న ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 2023-24 సంవత్సరానికి పీహెచ్‌డీ అడ్మిషన్స్ కోసం నోటిఫికేషన్ ఇవ్వగా తనతో పాటు మరికొందరు దరఖాస్తు చేసుకుని ,పరీక్షలు రాసి ఇంటర్వ్యూలకు హాజరై ఫలితాల కోసం వేచి చూస్తున్నామన్నారు. ఈ తరుణంలో తనకు (ఎర్రయాకయ్య) 57 మార్కులు రాగా, తన సామాజిక వర్గానికి చెందిన,తనకంటే తక్కువ (56)మార్కులు వచ్చినవారికి ఏవిధంగా పీహెచ్‌డీ అడ్మిషన్స్ ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## ఖాళీ స్థలంలో పసికందు మృతదేహం లభ్యం..

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26: తల్లి పొత్తిళ్లలో చేరి తెరువాల్సిన ఓ చిన్నారి కన్ను తెరవకముందే కన్నుమూశాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో శనివారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సుచిత్ర సమీపంలోని గ్రీన్ పార్క్ కాలనీలోని ఖాళీ ప్రదేశంలో ఓ చిన్నారి మృతదేహం చెత్త కుప్పలో స్థానికులకు కనిపించడంతో తీవ్ర కలకలం లేపింది. స్థానికులు 100కు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శిశు మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తప్పిపోయిన బాలుడు..తల్లిదండ్రులకు అప్పగింత

దుండిగల్, ఏప్రిల్26: తప్పిపోయి రోడ్ల వెంట తిరుగుతున్న 8 ఏళ్ల బాలుడిని బాచుపల్లి పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా కాజిపల్లి మండలం, ఐడియా బొల్లారానికి చెందిన వినయ్ కుమార్ కొడుకు హర్షవర్ధన్ (8) దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, మల్లంపేటలోని ఓ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. శనివారం ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన హర్షవర్ధన్ తప్పిపోయి రోడ్ల వెంట తిరుగుతూ బాచుపల్లిలో పెట్రోలింగ్ పోలీసులు దృష్టిలో పడ్డాడు. పోలీసులు బాలుడిని చేరదీసి, వివరాలు తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు.

### క్రీడారులకు ప్రోత్సాహం



మాదాపూర్ : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్ అన్నారు. రెజ్లింగ్, బాక్సింగ్‌లో రాణిస్తున్న అక్కాతమ్ముళ్లకు హోప్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఒలంపిక్ సంయుక్త కార్యదర్శి కొండ విజయ్‌కుమార్ శనివారం హుడా కాలనీలోని ఫౌండేషన్ కార్యాలయంలో రెజ్లింగ్, బాక్సింగ్ కిట్లు కొనుగోలుకు నగదు అందచేశారు. ఎంఐజీకి చెందిన సుంకు కావ్య రెజ్లింగ్, హర్షవర్ధన్ బాక్సింగ్ లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి పథకాలు సాధించారు.

### వ్యక్తి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్ : ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో శనివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీ సాయి ఎలైట్ అపార్ట్మెంట్ విమానపురి కాలనీ చెందిన టి. నాగదుర్గాస్వామి (40) డెలివరీ బాయ్. 25న ఉదయం పనిపై బైక్‌పై ఇంటి నుంచి వెళ్లి ..సాయంత్రమైనా రాకపోవడంతో భార్య నాగలక్ష్మి ఫోన్ చేసింది. సమాధానం ఇవ్వలేదు. శనివారం సాయంత్రం బొల్లారం రోడ్డులోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ మార్చురీకి తరలించారు.

### చెరువులోకి దూకి మహిళ ..

దుండిగల్ : కుటుంబ కలహాలతో ఓ మహిళ చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన దుండిగల్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం..ఉత్తరప్రదేశ్‌కు చెందిన పూజాగుప్తా(35), జై సింగ్ గుప్తా దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు. దుండిగల్ తండా-2లో ఉంటున్నారు. వారిద్దరు ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఓ మహిళ గాగిల్లాపూర్‌లోని చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకుందన్న సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని.. గాంధీ మార్చురీకి తరలించారు. గుర్తు తెలియని మహిళ చెరువులోపడి మృతి చెందిందని వాట్సాప్ గ్రూపుల్లో ఫొటో వైరల్ కావడంతో భర్త జైసింగ్ గుప్తా గుర్తించి పోలీసులను కలిసి మృతురాలు తన భార్యగా నిర్ధారించారు. కాగా.. భార్యాభర్తల మధ్య నెలకొన్న తగాదాలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తుందని పోలీసులు పేర్కొంటున్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

### చికిత్స పొందుతూ మృతి

బాలానగర్ : చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్న ది. సీఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్, భగత్‌సింగ్ నగర్‌లో ఉండే దాసరి అనిత (45)కు భర్త మల్లేశ్, ఇద్దరు పిల్లలు. అనిత బాలానగర్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నది. 19న ఉదయం 8 గంటలకు డ్యూటీకి ఆర్టీసీ బస్సులో వెళ్లింది..దిగే క్రమంలో కిందపడగా తలకు బలమైన గాయాలయ్యాయి. దవాఖానలో చికిత్స అందించగా మెరుగైన చికిత్సకు గాంధీ దవాఖానకు తరలించారు. ఆమె శనివారం మృతి చెందింది. కేసు దర్యాప్తులో ఉన్నది.

## బీఆర్ఎస్ జెండా చూస్తే భయమెందుకు..?



కుత్బుల్లాపూర్ డీసీ నరసింహకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ : బీఆర్ఎస్ జండా చూస్తే భయపడుతున్నారని..ఫ్లెక్సీలు,బ్యానర్లను తొలగించడం సరికాదని, అధికారులు కాంగ్రెస్‌కు అనుకూలంగా పని చేయొద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కోరారు. ఆదివారం వరంగల్ ఎల్కతుర్తిలో మహాసభ సందర్భంగా శుక్రవారం (25న) రాత్రి కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీ నగర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో అభిమానులు బ్యానర్లు, ఫ్లెక్సీలను కట్టారు. గంటలోనే జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారుల ఆదేశాలంటూ.. కిందిస్థాయి సిబ్బంది ప్రత్యేక వాహనాలతో రంగంలోకి దిగి రోడ్డు పక్కన కనిపించిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించారు.

### రాత్రంతా హడావిడి...

ముంబై జాతీయ రహదారి పక్కన అభిమానులు సాయంత్రం ఫ్లెక్సీలు కట్టడం మొదలు పెట్టారు. రాత్రి 10 గంటల తర్వాత స్కార్పియో.. రెండు డీసీఎంలలో హైడ్రా అధికారులమంటూ రంగంలోకి దిగిన సిబ్బంది తొలగించడం మొదలుపెట్టారు. పైనుంచి ఆదేశాలున్నాయని హెచ్చరికలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్, బీజేపీ పెడితే తీయలేదని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేని అధికారులు.. ఎమ్మెల్యేకి చెప్పినా..ఎవరికి చెప్పినా..ఏమి చేయలేరన్నారు. రాత్రి రెండున్నర సమయంలో బీఆర్ఎస్ నాయకుడి ఆధ్వర్యంలో వాహనాలకు అడ్డంగా బైఠాయించి ఆందోళన చేసినా.. పనిని చేసుకుం టూ ముందుకెళ్లారు. ముందుగా వెళుతున్న ఆటోను హైడ్రా అధికారులు ఢీకొట్టడంతో మరికొద్ది సేపు హంగామా జరిగింది. పోలీసులు రంగప్రవేశం చేసి అందరిని పంపించారు.

కుత్బుల్లాపూర్ : కేసీఆర్ అభిమానులతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు సంబురాలకు సిద్ధమవుతుంటే, కాంగ్రెస్ నాయకులు, వారి మోచేతి నీళ్లు తాగే కొందరు అధికారులు ఫ్లెక్సీలు చింపుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రజతోత్సవం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను అర్ధరాత్రి సమయంలో బీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ విభాగాల సిబ్బంది చింపివేయడంపై బీఆర్ఎస్ నాయకులు సర్కిల్ కార్యాలయం చౌరస్తాలో ఆదివారం ధర్నా నిర్వహించారు. జంట సర్కిళ్ల కార్యాలయంలో డీసీలకు బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేసి, అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్, ఫిరోజ్, నరేందర్ రెడ్డి, బ్రహ్మానంద చారి, బసవేశ్వర్, జయకృష్ణ, యేసు, ఇస్మాయిల్, చిన్నా చౌదరి, మహేశ్, రమ్మీ, శివ నాయక్, జునైద్, ప్రసాద్, ఆసిఫ్, మోసిన్ పాల్గొన్నారు.

## ఆచారికుంటను అభివృద్ధి చేస్తాం



దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆచారి కుంట చెరువును అభివృద్ధి పరుస్తానని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శనివారం మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆచారికుంటను సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భూగర్భ జలాల నీటిమట్టం సమృద్ధిగా పెరిగినట్లయితే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా అనేక చెరువులను పునరుద్ధరించామన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, ఆగం రాజు, గాజుల సుజాత, రవి కిరణ్, బీఆర్ఎస్ నాయకులు, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీ : సీఎంఆర్ఎఫ్ పేదలకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో జి.ప్రమీల భర్త రత్న కిశోర్‌కు రూ.2.20 లక్షల చెక్కును అందజేశారు.

### గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కుత్బుల్లాపూర్ : గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. 25న జీడిమెట్లకు చెందిన పఠాన్ సల్మాన్..సుభాష్‌నగర్ డివిజన్, సీఎంఆర్ స్కూల్ సమీపంలో ఎండు గంజాయిని విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని, 1.350 గ్రా.గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### తాగు నీటి సమస్యను పరిష్కరించాలి



దుండిగల్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శనివారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కావాలి గణేశ్, మాజీ కౌన్సిలర్ అమరం గోపాల్ రెడ్డి , నాయకులు తురాయి పండుగౌడ్ , దొంతి మహేశ్ ముదిరాజ్, జక్కుల గోపాల్ యాదవ్, ఉప్పరి కృష్ణ, ఈటూరి వేణుగోపాల్, వాపుల శ్రీనివాస్, తక్కడ కృష్ణ పాల్గొన్నారు.

**- దుండిగల్**

**PUBLIC NOTICE**

It is to inform the General Public that my client **KOLAHALAM VENKATESHWARA RAJU, S/o. KOLAHALAM RAMA RAJU,** Aged about 71 yrs., Occ: Retd. Teacher, Resident of H.No. 2-3/121/C, FCI Colony, Miyapur, Hyderabad, Rangareddy District is the absolute owner and peaceful possessor of the Plot i.e., 1) Ground, Entire First and Entire Second Floors on House No. 3-66P & 67/EG (Part of PTIN No. 1119986068) Plot Nos. 66 (Part) & 67 in Survey No. 91 with respective undivided share of land 132 Sq.yds. (Out of total 150 Sq.yards) with respective built-up area of total 2900 Sq.feet (Including Common Areas), situated at "Emerald Garden" of NANAKRAMGUDA VILLAGE, Serilingampally Mandal, Under GHMC, R.R. Dist., T.S. bounded N: House No. 3-68/EG on Plot No. 68, S: Plot No. 66 (Part), E: 40' wide Road, W: Plot Nos. 60 and 61 vide Reg. Gift Deed Doc.No. 10279/2022, Dated 15-06-2022. (SCHEDULE-1) and also that my client's Daughter by Name **KOLAHALAM MAMATHA, W/o. S SATYANARAYANA RAJU,** Age 36 yrs., Occ: House wife, Resident of H.No. 2-3/121/C, FCI Colony, Miyapur, Hyderabad, Rangareddy District is the absolute owner and peaceful possessor of the Plot i.e., 2) Ground and First Floors of House No. 3-66P & 67/EG (Part of PTIN No. 1205507239) on Plot No. 66 (Part) & 67 in Sy.No. 91 with respective undivided share of land 44 Sq.yards and 44 Sq.yards, total 88 Sq.yds. (Out of 150 Sq.yards) with respective built up area of 900 Sft. and 1000 Sft., total 1900 Sq.feet (Incldg. Common Areas), situated at "Emerald Garden" of NANAKRAMGUDA VILLAGE, Serilingampally Mandal and bounded by NORTH: H.No. 3-68/DG on Plot No. 68, SOUTH: Plot No. 66 (Part), EAST: 40' wide Road, WEST: Plot No. 60 and 61 Vide Reg. Gift Deed Doc.No. 4596/2023, Dated 23-03-2023. (SCHEDULE-2) Thus, my client has lost his and his Daughter's above two original Documents while he was travelling by auto from Miyapur to Nanakramguda. Inspite of his several efforts to search for the document, he could not trace it.

Hence, whomsoever of the public having rights/ claiming to have rights of any kind including that of mortgages, easements, assignments, alienations, gifts, leases, encumbrance, possession, interests, whether contingent or absolute, past or future etc in the above said residential properties may file their objections, if any in writing together with supporting documents in evidence thereof, before us within 7 days from the date of this publication. Otherwise, it will be treated that there are no objections.

**D. SHAILAJA, Advocate**
Mamatha Estates, Near Old Miyapur Court,
Hyderabad-500 049,
**Ph: 9347037605 / 9885990030.**